RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | బుధవారం 15-7-2026 | సంచిక: 13 | సంఖ్య: 286 | పేజీలు: 4 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

నేటి ప్రసాదం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
తెలుగు రాష్ట్రాల్లో
విలేకరులు కావలెను.

అర్హతలు:
- పత్రికారంగంలో అసక్తి కలిగి ఉండాలి.
- తెలుగు భాషపై పట్టు ఉండాలి.
- రిపోర్టింగ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.
- స్థానిక సంఘటనలు వెలికితీసే అవగాహనం ఉండాలి.
- సమాజ సేవ చేయగల ఉత్సాహం ఉండాలి.
- అనుభవం లేనివారికి శిక్షణ ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి:
+91 90004 05386

## హార్మ్యూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్

- హార్మ్యూజ్ జలసంధిలో కార్గోపై 20 శాతం సుంకం ప్రతిపాదనను ఉపసంహరించుకున్న ట్రంప్
- సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంటామని వెల్లడి
- ఈ ఒప్పందాల వల్ల అమెరికాలో లక్షల ఉద్యోగాలు వస్తాయని ట్రంప్ ప్రకటన
- ఒక్కరోజు ముందే హార్మ్యూజ్ భద్రతకు తాము డబ్బు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటన
- ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న పరిణామం



## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

- ఉక్రెయిన్‌పై అణుదాడిని ప్రధాని మోదీ నివారించారన్న పోలండ్ మంత్రి
- రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలే ఇందుకు కారణమని వ్యాఖ్య
- మోదీ చెప్పే మాటలను పుతిన్ శ్రద్ధగా వింటారని వ్యాఖ్య
- 2022 చివర్లో అణుయుద్ధ భయాలు పెరిగిన వేళ ఈ పరిణామం

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో అణ్వస్త్రాల ప్రయోగం జరగకుండా నివారించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని పోలండ్ డిప్యూటీ విదేశాంగ మంత్రి వ్లాడిస్లావ్ టియోఫిల్ బార్టోస్జెస్కీ ప్రశంసించారు. 2022 చివరి నాటికి ఉక్రెయిన్‌పై అణుదాడికి రష్యా సిద్ధమవుతోందన్న ఆందోళనలు వ్యక్తమైన తరుణంలో, ప్రధాని మోదీ జోక్యం చేసుకుని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఒప్పించగలిగారని ఆయన వెల్లడించారు.

- మిగతా 2వ పేజీలో




### అసలు సమస్యే రాకుండా చూసేవాడు


# అద్భుతమైన అధికారి

- మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమావేశం
- సమస్య రాకముందే పసిగట్టాలి.. అదే సమర్థత అన్న చంద్రబాబు
- అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లాలి.. నాలుగు గోడలకే పరిమితం కావొద్దని సూచన
- ఇకపై నెలవారీ ఆర్థిక నివేదికల (వీజు=) ఆధారంగా సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ

"సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించేవాడు మంచి అధికారి అయితే, అసలు సమస్యే తలెత్తకుండా ముందుచూపుతో పనిచేసేవాడు అద్భుతమైన అధికారి. ఆ కోణంలో అధికారులు పనిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియాలంటే అధికారులు నాలుగు గోడలు దాటి ప్రజల్లోకి వెళ్లాల్సిందేనని, వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లగలమని హితవు పలికారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం మాట్లాడారు. డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ ఫలితాలు సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికోసం దేశంలోనే మొదటిసారిగా

- మిగతా 2వ పేజీలో





## అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు

**వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని వినతి**

- 2028 జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తిచేయాలి
- కాకతీయ సంస్కృతికి అద్దంపట్టేలా డిజైన్లు ఉండాలి
- హుస్సేన్‌సాగర్ నుంచి ప్రకాశం బరాజ్ వరకూ సీప్లేన్‌లు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- అత్యుత్తమ కల్చరల్ టెర్మినల్‌గా వరంగల్: రామ్మోహన్‌నాయుడు
- కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందన్న రేవంత్

న్యూఢిల్లీ: వ్యూహాత్మక, వాణిజ్యపరమైన అవసరాల రీత్యా వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. మంగళవారం ఢిల్లీలోని విమానయాన శాఖ కార్యాలయమైన రాజీవ్‌గాంధీ భవన్‌లో రామ్మోహన్ నాయుడితో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. వరంగల్ విమానాశ్రయ పనుల గురించి చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండడంతోపాటు

- మిగతా 2వ పేజీలో

### అమెజాన్ డేటా సెంటర్‌కు నేడు సీఎం శంకుస్థాపన

- భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు.. 24 నెలల్లో పూర్తికానున్న నిర్మాణ పనులు
- రాష్ట్రంలో డేటా సెంటర్ల విస్తరణకు రూ.60 వేల కోట్లు వెచ్చించనున్న సంస్థ



2లో



### కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు

- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన నేత
- కాపు ఉద్యమ నేతగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర

2లో



### పీవోకేలో పాక్ దమనకాండ..

- ఆరుగురు మృతి, భారత్ తీవ్ర విమర్శ
- పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పీఓకే ప్రజల ఆందోళన
- పాక్ పోలీసులు, రేంజర్ల కాల్పుల్లో ఆరుగురు మృతి



## మత్స్యకారులను బలిగొన్నది ప్రభుత్వ నిర్లక్ష్యమే

- కేవలం 10 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదం
- ఇక్కడే కోస్ట్ గార్డులు, నేవీ, కలెక్టర్, కమిషనర్.. అందరున్నా ఎవరూ పట్టించుకోలేదు
- 20 గంటలపాటు పోరాటం చేసినా ఎవరూ పట్టించుకోక పోవడంతోనే దారుణం
- చేసిన తప్పును కప్పిపుచ్చుకునేలా త్రిసభ్య కమిటీ నివేదిక
- 5వ తేదీ ఉదయం 5 గంటల వరకు ఈ ఘటన గురించి తెలియదని బుకాయింపు
- వాస్తవానికి ఈ ఘటనపై 4వ తేదీ రాత్రి 10.30 గంటలకే వాట్సాప్ మెసేజ్‌లు
- ఒక్క మంత్రి కూడా బాధిత కుటుంబాల వైపు కన్నెత్తి చూడలేదు
- సంబంధిత మంత్రి అచ్చెన్నాయుడు, విపత్తులు, హోం మంత్రి అనిత పట్టించుకోలేదు
- బాధిత కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి

విశాఖపట్నం: బోటు ప్రమాద ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జూలై 4వ తేదీ మధ్యాహ్నం ప్రమాదం జరిగితే.. రాత్రి 7 గంటలకే సమాచారం అందించినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా 5వ తేదీ ఉదయం 5 గంటల వరకు తమకు సమాచారం లేదంటూ త్రిసభ్య కమిటీ నివేదికలో పేర్కొనడం ద్వారా చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు (

### రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?


- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ ఇప్పుడు సమీక్షల పేరుతో డ్రామా ఆడుతోందని సోమిరెడ్డి విమర్శ
- టీడీపీ 24 నెలల్లో రూ. 12,484 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఐదేళ్లలో చేసిందేమీ లేదని ఆరోపణ
- ఎన్జీటీ ఇచ్చిన స్టేను నాలుగేళ్ల పాటు ఎందుకు ఎత్తించలేకపోయారని జగన్‌కు సూటిగా ప్రశ్న
- రాయలసీమ ప్రాజెక్టుల చరిత్ర, ఖర్చులపై వైసీపీతో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్



2లో

### ఈసారి రూ.90 కోట్లు

- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ అరెస్ట్
- రవీందర్‌తోపాటు బంధువులు, బినామీల ఇళ్లపై ఏసీబీ దాడులు
- బహిరంగ మార్కెట్‌లో ఆస్తుల విలువ రూ.90 కోట్లు ఉంటుందని అంచనా
- దాడులతో ఇంజనీరింగ్, ప్లానింగ్



2లో

## కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్తతో ఏపీ రాజకీయ వర్గాల్లో, ఆయన అనుచరుల్లో తీవ్ర విషాదం నెలకొంది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో 1953, జనవరి 22న జన్మించిన ముద్రగడ పద్మనాభం, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం సాగించిన ఉద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నేతగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితంలో అనేక పార్టీలలో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో వైసీపీలో చేరి, ఆ పార్టీలోనే కొనసాగారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ముద్రగడ, 1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ప్రత్తిపాడు నుంచి గెలిచారు. అనంతరం 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత టీడీపీతో విభేదించి ప్రజా రక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో సొంత పార్టీలు స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు. రాజకీయ నాయకుడిగా కంటే కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితులు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆయన అనేక పోరాటాలు, దీక్షలు చేపట్టారు.

## పీవోకేలో పాక్ దమనకాండ..

పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఆందోళన చేస్తున్న నిరసనకారులపై పాక్ పోలీసులు, రేంజర్లు కాల్పులు జరపడంతో ఆరుగురు మృతి చెందారు. పదుల సంఖ్యలో ఆందోళనకారులు గాయపడ్డారు. కొంతకాలంగా పీవోకేలో ఇంటర్నెట్ నిలిపివేయడంతో దాదాపు 40 లక్షల మంది ప్రజలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయని నిరసనకారులు తెలిపారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పీవోకే ప్రజలు వాపోతున్నారు. తమ ప్రాణాలను కాపాడాలని, మానవతా సాయం అందించాలని భారత్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. పూంఛ్, దోడా సెక్టార్లలో నియంత్రణ రేఖను తెరవాలని కోరారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలపై పాక్ అణచివేత ధోరణిని భారత్ తీవ్రంగా విమర్శించింది. ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న వ్యవస్థాగత దోపిడీ, బలవంతపు ఆక్రమణలు, అణచివేత వల్లే ఈ ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఆహారం, మందుల సరఫరా నిలిపివేత, ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్, తీవ్ర హింస పాక్ క్రూరత్వానికి నిదర్శనమని విమర్శించారు. అటు, అమెరికాలో స్థిరపడిన పీవోకే పౌరులు వైట్‌హౌస్ ముందు నిరసన చేపట్టారు. ఈ ఘటనలు పాక్ ఆక్రమణకు వ్యతిరేకంగా పీవోకేలో పెరుగుతున్న అసంతృప్తిని ప్రతిబింబిస్తున్నాయి.

## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా అయ్యే సరుకులపై 20 శాతం సుంకం (టోల్) విధించాలన్న తన ప్రతిపాదనను ఆయన విరమించుకున్నారు. ఈ సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో భారీస్థాయిలో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిపాదించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హం. మంగళవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. “మధ్యప్రాచ్య దేశాల నేతలతో జరిపిన ఫలవంతమైన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందాలను భారీ డీల్స్‌గా అభివర్ణించిన ఆయన, ఇవి ఇరుపక్షాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా అమెరికాలో మరిన్ని కర్మాగారాలు, తయారీ ప్లాంట్లు ఏర్పాటవుతాయని, తద్వారా అధిక వేతనాలతో కూడిన లక్షలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, “ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో విశేష గౌరవం పొందిన గొప్ప రాజనీతిజ్ఞుడు. భారత్‌కు రష్యాతో చారిత్రక, సుదీర్ఘ సంబంధాలు ఉన్నాయి. అందుకే మోదీ మాటలను పుతిన్ అత్యంత శ్రద్ధతో వింటారు” అని పేర్కొన్నారు. రష్యాపై ప్రభావం చూపగలిగే అతికొద్ది మంది ప్రపంచ నేతల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు మోదీ కూడా ఒకరని బార్టోస్జెస్కీ వివరించారు. 2022 ద్వితీయార్థంలో ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చినప్పుడు, రష్యా అణ్వస్త్రాలను ప్రయోగించవచ్చన్న భయాందోళనలు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నాయి. అయితే అప్పట్లో పెను ప్రమాదం తప్పడం వెనుక మోదీ దౌత్యం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మొదట్లో రష్యా నుంచి భారత్ రాయితీపై చమురు కొనుగోలు చేయడాన్ని పోలండ్ విమర్శించినప్పటికీ, ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని, ఒకరి ఆర్థిక, వ్యూహాత్మక అవసరాలను మరొకరు గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో భారత్ మొదటి నుంచి తటస్థ వైఖరిని అనుసరిస్తోంది. కేవలం దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది. అటు రష్యాతో ఆర్థిక సంబంధాలను కొనసాగిస్తూనే, ఇటు శాంతి స్థాపన కోసం పిలుపునిస్తోంది.

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ఇప్పుడు కొత్త డ్రామాకు తెరలేపిందని, ఐదేళ్ల పాలనలో వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు సమీక్షల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాజెక్టులపై తాము చేసిన ఖర్చు, వైసీపీ హయాంలో జరిగిన నిర్లక్ష్యంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈరోజు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంపై, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్) పనులపై స్టే ఇచ్చిందని సోమిరెడ్డి గుర్తుచేశారు. “అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అల్లుడు, మంత్రి హరీశ్ రావు తామే 18 లేఖలు రాసి, కేసులు వేసి ఆర్ఎల్ఐఎస్ పనులను ఆపించామని ఆనాడు ‘నమస్తే తెలంగాణ’ పత్రికలో గొప్పగా చెప్పుకున్నారు. మరి, కేసీఆర్‌తో స్నేహంగా ఉన్న జగన్.. ఆ స్టేను నాలుగేళ్ల పాటు ఎందుకు ఎత్తివేయించలేకపోయారు.

# అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తదితర పరిశ్రమలతో తెలంగాణలో వరంగల్ కీలక నగరంగా ఉందని వివరించారు. ఉత్తర తెలంగాణలోని జిల్లాలకు కేంద్రంగా ఉన్న వరంగల్‌ను పారిశ్రామికంగా మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అందువల్ల వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ సదుపాయాలను కల్పించాలని కోరారు. ఇప్పటికే భూసేకరణ పూర్తి అయినందున, టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వరంగల్‌కు ఉన్న ఘనమైన కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా డిజైన్లు ఉండాలని భావిస్తున్నట్లు సీఎం ఈ సందర్భంగా ప్రస్తావించగా, రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తంచేశారు. రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో పౌర విమానాశ్రయం నిర్మించాలని రామ్మోహన నాయుడుకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వరంగల్ విమానాశ్రయం మాదిరిగానే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోనూ ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణ సంస్థలను నెలకొల్పాలని విన్నవించారు. హుస్సేన్‌సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం బరాజ్ వరకూ సీప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలన్నారు. దీనికి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందిస్తూ, అందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, విమానయాన శాఖ కార్యదర్శి సమీర్‌కుమార్ శర్మ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ విపిన్ కుమార్ పాల్గొన్నారు.

**చరిత్రకు అద్దంపట్టేలా డిజైన్: రామ్మోహన్‌నాయుడు**

విమానాశ్రయ నిర్మాణానికి సకాలంలో భూసేకరణ పూర్తిచేసి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. భూసేకరణ, ఇతర అంశాల్లో మిగతా రాష్ట్రాలు కూడా తెలంగాణ మాదిరే స్పందించాలని చెప్పారు. కాకతీయ సంస్కృతి, వారసత్వానికి అద్దం పట్టేలా వరంగల్ విమానాశ్రయ డిజైన్ ఉంటుందన్నారు. దేశంలోనే అత్యుత్తమ కల్చరల్ టెర్మినల్‌గా నిలుస్తుందన్నారు. అలాగే, రక్షణ శాఖతో సంయుక్తంగా సివిలియన్, డిఫెన్స్ అవసరాల కోసం స్ట్రాటజిక్ లొకేషన్‌గా ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని నిర్మిస్తామని వివరించారు. ఇందుకోసం కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిషన్‌రెడ్డితో కలిసి సమీక్షించినట్లు వెల్లడించారు.

## అమెజాన్ డేటా సెంటర్‌కు నేడు సీఎం శంకుస్థాపన

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ నూతన డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట రెవెన్యూ కేంద్రంగా సర్వే నంబర్ 120లో 48 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తాజాగా అదే ప్రాంతంలో సేవలను విస్తరించనుంది. బుధవారం మధ్యాహ్నం 12:15 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీకి చేరుకొని అమెజాన్ నూతన డేటా సెంటర్ భూమిపూజ నిర్వహించనున్నారు. ఈ డేటా సెంటర్ నిర్మాణ పనులు 24 నెలల్లో పూర్తి కానున్నాయి. 2025 జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు సందర్భంగా అమెజాన్ ప్రతినిధులతో చర్చించిన సీఎం రేవంత్.. తెలంగాణలో డేటా సెంటర్ల విస్తరణ కోసం రూ. 60 వేల కోట్ల పెట్టుబడికి అమెజాన్ బృందాన్ని సూత్రప్రాయంగా ఒప్పించారు.

## మత్స్యకారులను బలిగొన్నది ప్రభుత్వ నిర్లక్ష్యమే

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలను సీఎంకానీ, సంబంధిత మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు కానీ పరామర్శించలేదని ఎత్తి చూపారు. బాధిత ఏడు కుటుంబాలకు ఒక్కొక్కరికి వెంటనే రూ.కోటి నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురైన బోటు స్థానంలో కొత్త బోటు కొనివ్వాలని, ప్రభుత్వం స్పందించకపోతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోగా ఒక్కో కుటుంబానికి రూ.1కోటి చొప్పున పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి చేపల వేటకు వెళ్లి గంగవరం పోర్టుకు కేవలం 10 నాటికల్ మైళ్ల దూరంలో జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైన ఆరుగురి కుటుంబాలతోపాటు, ప్రమాదం నుంచి బయటపడ్డ చిన్నా కుటుంబాన్ని వైఎస్ జగన్ మంగళవారం పరామర్శించారు. ఆ కుటుంబాలకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం విశాఖలోని జబ్బర్‌తోట జంక్షన్ వద్ద మీడియాతో మాటలా?లడారు. వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం**

ప్రభుత్వం ఎంత అన్యాయంగా, మానవత్వం లేకుండా ప్రవర్తించిందనే దానికి బోటు ప్రమాదం ఘటన అద్దం పడుతోంది. జూలై 1న చిన్నాతో పాటు మరో ఆరుగురు.. మొత్తం ఏడుగురు వేటకు బయలుదేరారు. జూలై 4న అంటే మూడు రోజుల తర్వాత చిన్న.. తన ఫోన్ నుంచి తన మేనల్లుడు గురునాథ్‌కు 2.31 గంటలకు (కాల్ డేటా చూపిస్తూ) ఫోన్ చేసి మరో గంటలో ఇంటికి వస్తున్నాం.. అని చెప్పాడు. దురదృష్టవశాత్తు ఫోన్ చేసిన గంటకే తీవ్రమైన అలలతో బోటు మునిగింది. వీళ్లంతా కూడా బోటుపైకి ఎక్కారు. ఫోన్లు సముద్రంలో పడిపోయాయి. అక్కడి నుంచి వీరి హృదయ విదారక గాథ ప్రారంభమైంది. పట్టించుకునే వారు లేరు. 10 నాటికల్ మైళ్లు ఈత కొడితే తప్ప ఒడ్డుకు రారు. గంట గంటకు బోటు మునిగిపోతోంది. అలాంటి పరిస్థితుల్లో బోటు కింది భాగంలో ఒక మనిషి చనిపోయాడు. మిగతా వారు అక్కడి నుంచి ఈత కొట్టడం మొదలు పెట్టారు. గంటలో ఇంటికి వస్తానన్న మనిషి 3 గంటలైనా రాకపోయే సరికి.. వీరి మేనల్లుడు తిరిగి ఫోన్లు చేయడం మొదలుపెట్టాడు. ఆ పక్కన ఫోన్లు రిసీవ్ చేసుకునే పరిస్థితి లేదు. ఈ పరిస్థితుల్లో వారి కుటుంబీకులు అధికారులకు విన్నవించే ప్రయత్నం చేశారు. రాత్రి 7 గంటలకు మత్స్యశాఖ అధికారులను కలిసి విన్నవించినా ఎవరూ స్పందించ లేదు. ఏడుగురు కలిసి వేటకు వెళితే ప్రమాదానికి గురై 20 గంటల పైచిలుకు సముద్రంతో యుద్ధం చేసి ఒక్కడే తిరిగొచ్చారు. ఆదుకోవాలని సమాచారమిచ్చినా ప్రభుత్వం స్పందించలేదు. ఆదుకున్న పాపాన పోలేదు. సకాలంలో స్పందించి ఉంటే ఐదారుగురు బతికి ఉండేవాళ్లు. అసలు ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా?

**తోడుగా ఉన్నామన్న భరోసా ఏదీ?**

ఇంత ఘటన జరిగితే సీఎం పట్టించుకోరు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చూసే ఈ జిల్లా వాసి అయిన మంత్రి కనీసం రాలేదు. ఇదే ఉత్తరాంధ్రకు చెందిన మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కనీసం ఇంటికి కూడా రాలేదు. పైగా ఏమంటారో తెలుసా? వీడియో కాల్‌లో వీరి కుటుంబాలను పరామర్శించామని హోం మంత్రి అనితమ్మ అంటోంది. ఒక్కరంటే ఒక్కరు బాధ్యత గల స్థానాల్లో ఉన్న వారు పట్టించుకోలేదు.

## ఈసారి రూ.90 కోట్లు

హైదరాబాద్: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరో లంచగొండి అధికారిపై కొరడా ఝుళిపించింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీలో (హెచ్ఎండీఏ) చీఫ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలపై కేసు నమోదు చేసింది. వివిధ కోణాల్లో దర్యాప్తు చేసిన ఏసీబీ సిటీ రేంజ్--1 అధికారులు ఆయన బినామీలను గుర్తించడంతోపాటు కీలక సమాచారం సేకరించారు. దీని ఆధారంగా మంగళవారం హై దరాబాద్, నిజామాబాద్‌ల్లో ఏకకాలంలో తొమ్మిది ప్రాంతా ల్లో సోదాలు నిర్వహించారు. వీటిలో రవీందర్ ఇల్లు, కార్యాలయంతోపాటు ఆయన బంధువులు, బినామీల ఇళ్లుఉన్నాయి. రవీందర్ తన ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమ మార్గాల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో చేసిన సోదాల్లో కొండకల్, కిస్తాపూర్, పసుమాములలో ఐదు ప్లాట్లకు సంబంధించిన పత్రాలు లభించాయి. వీటి అధికారిక విలువ రూ.38,89,700గా ఏసీబీ నిర్ధారించింది. అలాగే నార్సింగి, నానక్‌రామ్‌గూడల్లో రూ.2,07,40,000 విలువైన నాలుగు ఫ్లాట్లు, కొత్తూరు మండలం గూడూరు గ్రామం, శంషాబాద్‌ల్లో రూ.6 లక్షల విలువైన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి, రూ.1,33,58,800 విలువైన మోకిలాలోని శ్రీవారి మెడోస్‌లో 300 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న విల్లా, రూ.3 కోట్ల విలువైన కొండాపూర్‌లోని మసీదు బండ ప్రాంతంలో 300 చదరపు గజాల్లో నిర్మించిన జీ+4 భవనానికి సంబంధించిన పత్రాలు స్వాదీనం చేసుకున్నారు. అలాగే, రూ.3.82 లక్షల నగదు, 1.44 కేజీల బంగారం, 12.5 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఇంట్లో రూ.17,24,000 విలువైన గృహోపకరణాలు, రూ.9.32 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, రూ.1.16 కోట్ల విలువైన నాలుగు వాహనాలు (ఇన్నోవా హైక్రాస్, టాటా సఫారి, ఇన్నోవా క్రిస్టా, మహీంద్రా ఎక్స్‌యూవీ) స్వాధీనం చేసుకున్నారు. వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ.45,05,776 బ్యాలెన్స్ ఉన్నట్లు గుర్తించారు. ఈ స్థిరచరాస్తుల విలువ అధికారిక లెక్కల ప్రకారం రూ.9,24,02,276 ఉంటుందని ఏసీబీ అధికారులు ప్రకటించారు. బహిరంగ మార్కెట్‌లో రూ.90 కోట్ల కు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు లో ఉందని, రవీందర్‌ను అరెస్టు చేశామని అధికారులు ప్రకటించారు. విచారణ అనంతరం బుధవారం ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నారు. రవీందర్‌తోపాటు ఆయన కుటుంబీకులు, బినామీలకు సంబంధించిన ఇతర స్థిరచరాస్తులు గుర్తించే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బీఎల్ఎన్ రెడ్డి చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలను నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆయన ఆ బాధ్యతల నుంచి వైదొలిగారు. ఆ తరువాత సీనియర్ ఇంజనీర్ పరంజ్యోతి కొంతకాలం చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. సీనియారిటీలో భాగంగా రవీందర్‌కు ఈ పదవి దక్కింది. అప్పటి వరకు ఆయన హెచ్ఎండీఏ అనుబంధ సంస్థ అయిన హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) సీజీఎంగా పనిచేశారు. ఇంజనీరింగ్ విభాగంలో వివిధ హోదాల్లో పని చేశారు.

# అసలు సమస్యే రాకుండా చూసేవాడు అద్భుతమైన అధికారి

(మొదటి పేజీ తరువాయి)

నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్) ద్వారా రాష్ట్ర ప్రగతిని సమీక్షించుకునే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. “ఇకపై ప్రతీ నెలా ఆర్థిక నివేదికలు విడుదల చేస్తాం. వాటి ఆధారంగా ప్రభుత్వ శాఖల పనితీరు, రెవెన్యూ రాబడులు, అధికారుల నైపుణ్యాలను అంచనా వేసుకుని ముందుకు వెళ్తాం. ప్రతీ నెలా కార్యదర్శులు, హెచ్‌వోడీలతో సమావేశమై పురోగతిని సమీక్షించుకుందాం,” అని తెలిపారు. గత ఐదేళ్ల (2019-24) పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని, విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. “గత రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం సమిష్టిగా పనిచేసి, క్షేత్రస్థాయిలో కొంతవరకు మార్పు తేగలిగాం. గత పాలనలో పారిశ్రామికవేత్తలకు ఏపీపై నమ్మకం పోయింది. మేం వచ్చాక పరిస్థితి మార్చి, దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం” అని అన్నారు. వికసిత్ భారత్



లక్ష్యాలకు అనుగుణంగా ‘స్వర్ణాంధ్ర-2047’ విజన్‌ను రూపొందించామని, తలసరి ఆదాయం, జీఎస్డీపీ వృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వివరించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని శాఖల పనితీరు సరిగా లేకపోవడంతో, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో భూ వివాదాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ ‘జీరో పెండెన్సీ’ లక్ష్యంగా పెట్టుకోవాలని అన్ని శాఖలకు సూచించారు. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు వంటి ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరించామని, రీసర్వే ద్వారా ప్రతి నెలా 9వ తేదీన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు.

**ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై స్పష్టత**

రాష్ట్రంలోని జలవనరుల ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో దృష్టి సారించిందని సీఎం తెలిపారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. ఆగస్టు 14న పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేస్తామని, సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.



## ఏపీలో SIR గడువు పెంపు..

### ఈసీ కీలక ఆదేశాలు.. ఎప్పటి వరకు అంటే..

ఏపీలో SIR గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది ఎన్నికల కమిషన్. ఈనెల 24వ తేదీ వరకు గడువు పెంచుతున్నట్లు ఈసీ ప్రకటించింది. సీఈవో అభ్యర్థనతో కొత్త షెడ్యూల్‌ను సవరించి విడుదల చేసింది. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ 24 వరకు గడువు పొడిగించింది. ఏపీలో SIR గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది ఎన్నికల కమిషన్. ఈనెల 24వ తేదీ వరకు గడువు పెంచుతున్నట్లు ఈసీ ప్రకటించింది. సీఈవో అభ్యర్థనతో కొత్త షెడ్యూల్‌ను సవరించి విడుదల చేసింది. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ 24 వరకు గడువు పొడిగించింది. జూలై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేయనుంది. అలాగే జూలై 31 నుంచి ఆగస్ట్ 30వ తేదీ వరకు ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అవకాశం ఇచ్చింది. సవరించిన షెడ్యూల్‌ను రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది. ఇదిలా ఉండగా, సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఇదే గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా పూర్తి చేస్తారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను (డ్రాఫ్ట్) ప్రచురించనున్నారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పరిశీలించి పరిష్కరించాల్సి ఉంటుంది.

## షాకింగ్ సీన్..ఎజు ఫలితాల్లో ఏకంగా 14,814 మంది ప్రభుత్వ బడి టీచర్లు ఫెయిల్.. గిట్లాగైతే కష్టమే!



సోమవారం విడుదలైన టెట్ జూన్ 2026 ఫలితాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉత్తీర్ణత శాతం కేవలం 37.29గా నమోదైంది. పరీక్షకు హాజరైన 23,623 మంది ఉపాధ్యాయుల్లో 14,814 మంది ఫెయిల్ అయ్యారు. 2028 ఆగస్టులోపు టెట్ ఉత్తీర్ణత సాధించకపోతే ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉండటంతో ఈ ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి.. తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ జూన్ 2026) ఫలితాలు సోమవారం (జులై 13) విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాలను విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. తాజాగా ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం 43.94గా నమోదైంది. జూన్ 16 నుంచి 22 మధ్య మొత్తం 10 సెషన్లలో టెట్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఏడాది జూన్ సెషన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా మొత్తం 1,15,028 (74.81శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 23,623 మంది ఇన్‌సర్వీస్ టీచర్లు కూడా ఉన్నారు. ఇక ఈ టెట్ పరీక్షలో ఏకంగా 14,814 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఫెయిల్ అవడం గమనార్హం. గత నెలలో నిర్వహించిన టెట్ పరీక్షలో మొత్తం 23,623 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరుకాగా.. ఈ పరీక్షలో కేవలం 8,809 మంది ఉపాధ్యాయులు మాత్రమే పాస్ అయ్యారు. అంటే వారి ఉత్తీర్ణత 37.29 శాతమే నమోదైంది. వీరిలో 14,814 మంది టెట్‌లో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. గత ఏడాది 50 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా.. ఈసారి కేవలం 37.29 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాగా.. ప్రభుత్వ ఉపాధ్యాయులు 2028 ఆగస్టు నెలలోపు టెట్ పాస్ కాకపోతే ఉద్యోగం కోల్పోవాల్సి వస్తుందని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.

## వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులపై గుడ్‌న్యూస్..

### 2028 నాటికి నిర్మాణం పూర్తి: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీ: తెలంగాణలో విమానయాన రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణాన్ని వేగవంతం చేసి 2028 జూన్ 2 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశం అనంతరం ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

**వేగంగా సాగనున్న వరంగల్ ఎయిర్‌పోర్టు పనులు**

తెలంగాణలో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో వరంగల్ మామునూరు విమానాశ్రయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగనున్నాయి. ఇప్పటికే బౌండరీ వాల్, రన్‌వే నిర్మాణానికి టెండర్లు సిద్ధం కాగా, మరో మూడు నుంచి నాలుగు వారాల్లో టెర్మినల్ భవనం నిర్మాణానికి టెండర్లు పిలవనున్నట్లు అధికారులు తెలిపారు. కాకతీయుల కళా వైభవాన్ని ప్రతిబింబించేలా, ఆధునిక సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా టెర్మినల్ భవనాన్ని నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం రికార్డు సమయంలో 253 ఎకరాల భూమిని అందజేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

**ఆదిలాబాద్‌లో డిఫెన్స్--సివిల్ ఎయిర్‌పోర్టు**

ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని డిఫెన్స్--సివిలియన్ ఎయిర్‌పోర్టుగా అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు చేపడుతున్నాయి. ఇందుకోసం సుమారు 1,500 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని మంత్రి తెలిపారు. రక్షణ శాఖ నుంచి అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని చెప్పారు.

**దేశవ్యాప్తంగా 100 కొత్త ఎయిర్‌పోర్టులు**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో విమానయాన రంగాన్ని విస్తరించేందుకు భారీ ప్రణాళికలు అమలు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రూ.30 వేల కోట్ల వ్యయంతో 100 కొత్త విమానాశ్రయాలు, 200 హెలిపోర్టులు నిర్మిస్తున్నామని చెప్పారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు విమాన సేవలను విస్తరించేందుకు ఉడాన్ (UDAN) పథకాన్ని మరో పదేళ్లు పొడిగించినట్లు వెల్లడించారు. దేశంలో అన్ని రాష్ట్రాలను సమానంగా అభివృద్ధి చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

**వికసిత తెలంగాణ లక్ష్యంగా కేంద్ర--రాష్ట్ర సమన్వయం**

సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, ఈ ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కీలకంగా మారనున్నాయని చెప్పారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, పారిశ్రామిక కారిడార్లు వంటి మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏసీబీ వలకు చిక్కిన HMDA చీఫ్ ఇంజనీర్ బచ్చు రవీందర్.. భారీగా ఆస్తులు గుర్తింపు!



హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (HMDA) చీఫ్ ఇంజనీర్ బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ACB) అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. మొత్తం 12 ప్రాంతాల్లో కొనసాగుతున్న ఈ తనిఖీల్లో కీలకమైన ఆస్తుల పత్రాలు, విలువైన వస్తువులు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (ఎచీణూా) చీఫ్ ఇంజనీర్ బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ూజదీ) అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. మొత్తం 12 ప్రాంతాల్లో కొనసాగుతున్న ఈ తనిఖీల్లో కీలకమైన ఆస్తుల పత్రాలు, విలువైన వస్తువులు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. నానక్‌రాంగూడలోని సుమధుర అపార్ట్‌మెంట్‌లో ఉన్న రవీందర్ నివాసంతో పాటు ఆయన కార్యాలయం, బంధువుల ఇళ్లలో కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. సోదాల సమయంలో నాలుగు బ్యాంక్ లాకర్లను గుర్తించినట్లు సమాచారం. అలాగే ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు, ఇతర కీలక డాక్యుమెంట్లను అధికారులు పరిశీలిస్తున్నారు. ఏసీబీ ప్రాథమిక వివరాల ప్రకారం, రవీందర్‌కు చెందిన ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.5 కోట్లకు పైగా ఉంటుందని నిర్ధారించారు. బహిరంగ మార్కెట్ విలువ మాత్రం రూ.50 కోట్లకు పైగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఆస్తుల మూలాలు, ఆదాయ వివరాలపై ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. సోదాల్లో రవీందర్ నివాసంలో రూ.4 లక్షల నగదు, సుమారు అర కిలో బంగారం, వెండి వస్తువులు, విలువైన ఆభరణాలు, రూ.10 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు గుర్తించినట్లు సమాచారం. అదనంగా 18 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఏసీబీ గుర్తించిన ఆస్తుల్లో కొండాపూర్‌లోని మసీద్‌బండ ప్రాంతంలో నాలుగు అంతస్తుల భవనం, సుమధుర ఆక్రోపోలిస్‌లో ఒక ఫ్లాట్, శ్రీహరి మెడోస్‌లో మరో ఫ్లాట్, వాసవి ప్రాజెక్ట్‌లో మూడు ప్లాట్లు, అట్లాంటిస్ ప్రాజెక్ట్‌లో ఫ్లాట్లు ఉన్నట్లు సమాచారం. అలాగే శంషాబాద్, షాబాద్ ప్రాంతాల్లో నాలుగు ఎకరాల భూమి, జడ్చర్లలో ఏడు ఫ్లాట్లు, కొండాపూర్‌లో మరో రెండు ఫ్లాట్లు గుర్తించినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలపై రవీందర్‌పై కేసు నమోదు చేసిన ఏసీబీ, స్వాధీనం చేసుకున్న పత్రాలు, బ్యాంకు రికార్డులు, ఆస్తుల వివరాలను విశ్లేషిస్తోంది. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం ఆస్తుల విలువ, అక్రమాలపై మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## అర్ధరాత్రి అనుమానాస్పదంగా కనిపించాడు..

### ఆపి చెక్ చేయగా కుప్పల కుప్పల ఇంజెక్షన్లు

ఆదిలాబాద్ పోలీసులు కెమికల్ డ్రగ్స్, ముఖ్యంగా సర్జరీలలో వాడే టెర్మిన్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయాలు జరుపుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఏడుగురిపై కేసు నమోదు చేసి, ముగ్గురిని అరెస్టు చేశారు. అధిక ధరలకు మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్నారని గుర్తించి, రూ.390 విలువైన ఇంజెక్షన్‌ను రూ.1500లకు అమ్ముతున్నారని ఎస్పీ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో కెమికల్ డ్రగ్స్ అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీసులు. ఏడుగురు నిందితులపై కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరొ నలుగురు నిందితుల కోసం సర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 12న అర్ధరాత్రి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా స్కూటీపై సంచరిస్తున్న వ్యక్తిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా పారిపోవడానికి యత్నించాడు. వెంటనే పోలీసులు అలర్ట్ అయి అతడిని వెంబడించి పట్టుకుని



విచారించగా నిందితుడు సిందే జగన్నాథ్ (RMP) అని తెలింది. విచారణలో సర్జరీల సమయంలో మాత్రమే వినియోగించాల్సిన "టర్మిన్ (Mephentermine Sulphate Injection IP)µµ అనే మత్తు మందును మెడికల్ ఏజెన్సీ, మెడికల్ షాపు నిర్వాహకుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, గంజాయి ముఠాకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో ఏ-1 సిందే జగన్నాథ్, ఏ-3 సయ్యద్ కమరుద్దీన్ (గెట్ వెల్ మెడికల్)తో పాటు మరో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, ఏ-2 రమేష్ గౌడ్ (జగదాంబ ఫార్మసీ అండ్ సర్జికల్స్), ముషారఫ్, సమీర్, ఇర్ఫాన్ ఖాన్, ముకీద్ పరారీలో ఉన్నారని తెలిపారు. వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. టర్మిన్ ఇంజక్షన్ ధర 390 ఉండగా దానిని బహిరంగ మార్కెట్లో 1500 వరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారను.. ఇలా అడ్డదారిలో సర్జరీ ఇంజక్షన్లను వాడుతున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ మందులు డాక్టర్లకు మాత్రమే విక్రయించాల్సి ఉండగా నేరస్తులు బహిరంగంగా ప్రజలకు విక్రయిస్తూ యువకులను మత్తుకు బానిస చేస్తున్నట్టు గుర్తించామన్నారు. నిందితుల వద్ద నుండి 190 ఇన్సులిన్ సిరంజలు, 50 టర్మిన్ బాటిల్స్, రెండు మొబైల్ ఫోన్స్, ఒక స్కూటీ స్వాధీనం చేసుకోవడం జరిగింది అని తెలిపారు. గతంలో కూడా ఆదిలాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి టర్మిన్ మత్తు ఇంజెక్షన్లను దొంగతనం చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని ఎస్పీ గుర్తు చేశారు. వైద్య అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన మత్తు పదార్థాలను అక్రమంగా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కేసును ఛేదించిన ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు, ఎస్‌ఐ అఖిల్,ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# గుమ్మడిదల మున్సిపాలిటీలో మరోసారి సర్వసభ సమావేశం నిర్వహించాలి

## మెజారిటీ వార్డు సభ్యుల డిమాండ్... కమిషనర్‌కు వినతిపత్రం

## పూర్తి సభ్యుల సమక్షంలోనే కీలక తీర్మానాలు ఆమోదించాలని విజ్ఞప్తి



**గుమ్మడిదల, జూలై 14 ( నేటి ప్రస్థానం ):** గుమ్మడిదల మున్సిపాలిటీలో ఈ నెల 10న నిర్వహించిన సర్వసభ సమావేశాన్ని నిబంధనలకు అనుగుణంగా మరోసారి నిర్వహించాలని మెజారిటీ వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ దశరథ్కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, జూలై 10న జరిగిన సర్వసభ సమావేశానికి పూర్తి స్థాయిలో సభ్యులు హాజరుకాకపోయినప్పటికీ, కేవలం ఒక వంతు సభ్యుల సమక్షంలోనే పలు కీలక తీర్మానాలు ఆమోదించినట్లు ఆరోపించారు. ప్రజలకు, వార్డుల అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అన్ని వార్డు సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తీర్మానాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. సర్వసభ సమావేశంలో ఆమోదించిన ప్రతి తీర్మానానికి సంబంధించిన పూర్తి వివరాలను అన్ని వార్డు సభ్యులకు అధికారికంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా పూర్తి సభ్యుల సమక్షంలో మరోసారి సర్వసభ సమావేశాన్ని నిర్వహించి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. మున్సిపాలిటీ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్న కౌన్సిలర్లు, భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలు చట్టబద్ధ విధానంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, రాజశేఖర్, మురళి, చక్రపాణి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, జైపాల్ రెడ్డి, కిషన్, విజయలక్ష్మి, సోనీ, వరలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.




# ఓటరు జాబితా ప్రక్షాళనలో ఎస్ఐఆర్ కీలకం

## హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి -- అర్హులైన ప్రతి ఓటరు నమోదు కావాలని పిలుపు

**గుమ్మడిదల, జూలై 14 ( నేటి ప్రస్థానం ):** భవిష్యత్ ఓటరు జాబితా పారదర్శకంగా, సమగ్రంగా రూపొందేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ కీలకమని సిరియా ట్రస్ట్ చైర్మన్,బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం గుమ్మడిదలలోని ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను సందర్శించిన ఆయన, అక్కడ జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులతో మాట్లాడిన ఆయన, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి, అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. అవసరమైన పత్రాలు, వివరాలను నిర్ణీత గడువులోగా సమర్పించి ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని ప్రతి అర్హుడు వినియోగించుకునేలా ఓటరు జాబితా ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# అనుమతులు లేని ప్రహరీ గోడ నిర్మాణంపై మున్సిపాలిటీ ఉక్కుపాదం

**అన్నారం-- సర్వే నెంబర్ 261లో పరిశ్రమ ప్రహరీ గోడ కూల్చివేత.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: కమిషనర్ దశరథ్**





**గుమ్మడిదల, జూలై 14 (నేటి ప్రస్థానం):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం-- సర్వే నెంబర్ 261లో మున్సిపాలిటీ అనుమతులు లేకుండా చేపట్టిన భారీ ప్రహరీ గోడ నిర్మాణాలపై అధికారులు సోమవారం కఠిన చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ దశరథ ఆధ్వర్యంలో, సంబంధిత వార్డు కౌన్సిలర్ల సమీక్షంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పరిశ్రమ ప్రహరీ గోడలోని భాగాన్ని జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, పట్టణ ప్రణాళికకు కూడా భంగం కలుగుతుందని పేర్కొన్నారు. నిర్మాణాలు ప్రారంభించే ముందు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుంచి అనుమతులు పొందాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలతో పాటు అవసరమైతే నిర్మాణాల తొలగింపు చర్యలు కూడా కొనసాగుతాయని స్పష్టం చేశారు. వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ, పరిశ్రమ ప్రహరీ గోడను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నట్లు గుర్తించి మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భాగాన్ని తొలగించారని చెప్పారు. మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతులేని భవనాలు, ప్రహరీ గోడల నిర్మాణాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు, సంస్థలు నిర్మాణ పనులు చేపట్టే ముందు తప్పనిసరిగా సంబంధిత అనుమతులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, రాజశేఖర్, మురళి, చక్రపాణి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, జైపాల్ రెడ్డి, కిషన్, విజయలక్ష్మి, సోనీ, వరలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.





# ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన

## 11వ వార్డులో పర్యటించిన చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల, జూలై 14 ( నేటి ప్రస్థానం ):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఇంటింటికీ పర్యటించారు. ఓటర్లను నేరుగా కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియ ఉద్దేశం, ప్రాధాన్యాన్ని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే వాటిని సవరించడం, కొత్త ఓటర్ల నమోదు, అవసరమైన మార్పులు, చేర్పులు ఈ ప్రక్రియలో భాగమని వివరించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నందున ప్రజలు అవసరమైన పత్రాలు అందించి పూర్తి సహకారం అందించాలని కోరారు. పారదర్శకమైన, సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సికేజీ యువసేన సభ్యులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో జోరుగా కొనసాగుతున్న SIR కార్యక్రమం -- ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ

**కూకట్పల్లి (నేటి ప్రస్థానం )జూలై 14:** హనుమాన్ నగర్ పోలింగ్ స్టేషన్ నెం. 603 పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు (దీూాలు) ప్రమీల, ఎం. లలిత, ఆర్. రాజేశ్వరి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయడంతో పాటు, నింపిన ఫారాలను స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్, రవి తదితరులు పాల్గొని ఓటర్లను చైతన్యపరిచారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో ప్రతి అర్హుడైన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీ, స్వీకరణ చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని వారు కోరారు. ూ×= కార్యక్రమంలో భాగంగా దీూాలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తూ, అవసరమైన ఫారాలను స్వీకరిస్తున్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలి



**కూకట్ పల్లి (నేటి ప్రస్థానం) జూలై 14:** ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలి, ఫీజుల బకాయిల 8వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, పాత విధానం కొనసాగించాలని ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్షను జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జి బ్రహ్మేంద్ర, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, గుజ్జ సత్యం, నీలగోపాల్, మల్లేష్ యాదవ్, రామ్మూర్తి గౌడ్, పృధ్వి గౌడ్, నిఖిల్, గోపాల్, సిహెచ్ ప్రకాష్, ఉద్యమ గాయకులు రామలింగం బృందం తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/